# వేంకటేశ్వరస్వామి కళ్యాణం నారాయణవనంలో జరిగింది



శ్రీ వెంకటేశ్వరుడు కొలువైన వెంకటాద్రికి సమమైన మరో దివ్యక్షేత్రం బ్రహ్మాండంలో వేరే లేదు "కలౌ వేంకట నాయకః" అన్నారు పెద్దలు. ఆపద మొక్కులవాడు ఆయనే అన్నారు. ఆయన ఉంటున్న ప్రస్తుత నివాసం ఏడుకొండల తిరుమల అయితే, స్వామి పద్మావతిదేవిని వివాహం చేసుకొన్నదీ కొంతకాలం నివసించినది "నారాయణవనం".

ఈ క్షేత్రం చిత్తూరు జిల్లాలోని పుత్తూరు పట్టణానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది. నారాయణవనంలోని ప్రాచీన ఆలయంలో ఏడు కొండలవాడు కల్యాణ వేంకటేశ్వరస్వామి" పేరిట కొలువు తీరి ఉన్నాడు. భక్తులు కోరికలు తీర్చుతున్నాడు.

పద్మావతి సమేతంగా స్వామి ఇక్కడ కొలువు తీరి ఉండడం విశేషం. నారాయణుడు వేటకు వెళ్ళిన ప్రదేశం ఇదే కనుక "నారాయణ వనం" అనే పేరు వచ్చినట్లు ఉంది. 1467 సంవత్సరం నాటి శాసనం ఈ ఊరిని "నారాయణ వరపట్టు" అని , 1537 నాటి శాసనం "నారాయణ పట్టు" అని పేర్కొన్నది. మొత్తం మీద నారాయణుడి వల్లనే ఈ ఊరికి నారాయణవనం పేరు వచ్చింది అనేది ప్రసిద్ధం.

ఈ క్షేత్ర ప్రస్తావన "వరాహపురాణం" లో కనిపిస్తుంది. స్థల పురాణంలో ఈ ప్రాంతాన్ని పాలించిన రాజు "ఆకాశరాజు" యని తెలుస్తుంది. యజ్ఞక్షేత్రాన్ని దున్నే సమయంలో ఆయనకు భూమిలో ఓ పెట్టె కనిపిస్తుంది. అందులో పద్మంపై ఓ బాలిక కనిపించింది. పద్మంపై ఉన్నందున ఆ బాలికను "పద్మావతి" అనే పేరు పెట్టి, భగవంతుడు తనకు ఇచ్చిన వరంగా భావించి, ఆమెను అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసాడు. పెళ్ళీడుకు వచ్చిన పద్మావతి, వనంలో చెలికత్తెలతో విహరిస్తుండగా వచ్చిన ఏనుగులను శ్రీ వేంకటేశ్వరుడు తరిమివేసాడు. అలా కలిసిన వారి చూపులు వివాహానికి దారితీసాయి. నారాయణవనంలో కొలువు తీరిన స్వామి వారికి ఆకాశరాజు ఈ ఆలయం నిర్మించినట్టు స్థలపురాణం వివరిస్తున్నది.

ఈ ఆలయం విశాలమైన ప్రాంగణంతో ఎత్తయిన గోపురాలతో విశాలమైన మండపాలతో మహిమాన్వితమైన దేవతామూర్తులతో అలరారుతూ దర్శనమిస్తుంది. ఆలయం తూర్పు అభిముఖంగా ఉంది. ఆలయ ప్రధాన ప్రవేశ ద్వారంపై ఏడు అంతస్థుల గోపురం నిర్మింపబడింది. గోపురం పైభాగాన ఏడు గోపుర కలశాలు ప్రతిష్టించబడిఉన్నాయి. ఈ గోపురం సుమారు 150 అడుగుల ఎత్తులో శిల్పకళా శోభితమై దర్శనమిస్తుంది. ప్రధాన గోపురం ద్వారం గుండా ఆలయంలోనికి ప్రవేశిస్తూనే బలిపీఠం, ధ్వజస్తంభం, గరుడ ఆళ్వారు సన్నిధి దర్శనమిస్తాయి.

అనంతరం మరో ప్రాంగణం ఉంది. ఈ ప్రాంగణంలో ప్రవేశించే ద్వారంపై మూడు అంతస్థుల గోపురం దానిపైన ఏడు గోపురకళశాలు ప్రతిష్ఠితమై దర్శనం యిస్తాయి. ఈ ద్వారం గుండా ఆలయం లోనికి ప్రవేశిస్తూనే మహా మండపం ఉంది. అంతేకాకుండా ప్రధాన ఆలయమునకు ప్రదిక్షణా మార్గం కూడా దర్శనమిస్తుంది. ఇక ప్రధాన గర్భాలయంలో ప్రధానదైవమైన శ్రీ కళ్యాణ మార్గం కూడా దర్శనమిస్తుంది. ప్రధాన గర్భాలయంలో ప్రధానదైవమైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వేటకు వెళ్ళి వచ్చినట్లుగానూ, పెళ్ళికుమారుడిగా దివ్యమనోహరంగా దర్శనమిస్తాడు. రూపురేఖా విలాసాల్లో తిరుమల రాయుడినే పోలి ఉన్న ఈ స్వామి వారు చతుర్భుజుడైన నవ పెళ్ళికుమారుడిగా దర్శనమిస్తాడు. స్వామివారు శంఖు, చక్ర, వరద కటి హస్తాలతో పాటు ఖడ్గము ధరించి దర్శనమిస్తారు. అంటే స్వామివారు చేతికి కళ్యాణ కంకణము ఉన్నది. దశావతార వడ్డాణం ధరించి మనకు కన్నుల పండుగగా దర్శనమిస్తారు.స్వామివారికి ప్రదక్షణ మార్గంలో నైఋతి వైపున శ్రీ పద్మావతి అమ్మవారు కొలువు తీరి నవ వధువుగా దివ్యసుందరతేజోరూపం కలిగి చతుర్భుజాలతో భక్తులపై ప్రసన్న దృక్కులను ప్రసరింపచేస్తూ దర్శనమివ్వడం ఇక్కడి క్షేత్ర ప్రత్యేకత. అమ్మవారిని దర్శించి వెలుపలకు రాగానే ప్రదక్షణ మార్గంలోనే ఒక పెద్ద తిరుగలి భక్తులను విశేషంగా ఆకర్షిస్తూ దర్శనమిస్తుంది. పద్మావతి దేవి వివాహానికి అవసరం అయిన నలుగు పిండిని ఈ తిరుగలితోనే విసిరినట్లు ఇక్కడి వారు చెబుతారు. ప్రదక్షణ మార్గంలో వాయువ్యంలో వున్న ప్రత్యేక ఆలయంలో ఆండాళ్ కొలువుతీరి ఉన్నారు. నారాయణవనంలోని ఆలయంలో మాత్రమే స్వామిని పద్మావతి సమేతంగా మనం చూడగలం. మరెక్కడా స్వామివారిని అమ్మవారితో కలిసి చూసే అవకాశం లేదు.

ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శుక్లపక్ష ఏకాదశి మొదలుకొని పదిరోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభోగంగా జరుగుతాయి. అయితే ఇక్కడి ఆలయంలో భక్తులకు ఎటువంటి వసతి సౌకర్యాలు లభించకపోవడమే ఒక లోటు.

**"శ్రీమాన్! కృపాజలనిధేకృత సర్వలోక సర్వజ్ఞ! శక్తనతవత్సల! సర్వశేషిన్ స్వామిన్ సుశీల సులభాశ్రిత పారిజాత! శ్రీ వేంకటేశ చరణ శరణం ప్రపద్యే!"**

– బెల్లంకొండ నాగేశ్వరరావు, చెన్నయ్



**SRI RAJARAJESWARI JEWELLERY**

**The Oldest Jewellery Shop in Pondy Bazaar**

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

ప్రేమస్వరూపా
దివ్యమంగళరూపా
ప్రేమున్న చోటనే
నీవుండెదవు!
సత్యమున్న చోటనే
చరించెదవు!!



# సత్యసాయి లేరన్నవారికి లేరు - ఉన్నారన్నవారికి ఉన్నారు

## ఒకాయన అనుభవం

అవతార మూర్తులైన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శ్రీపాదవల్లభుడూ, భౌతికంగా మనకు కనపడరు. కానీ ఆ కాలంలో వారు పొందిన అనుభూతులూ, ఆనందమూ అద్భుతమైనది. ఆంధ్రదేశ వాసుల అదృష్టం కొద్దీ, ఎందరో సిద్ధ పురుషులు పుట్టారు, ఆర్తులపై అపారమైన ప్రేమను కురిపించారు. షిర్డీబాబా తన కాలంలో అపారమైన ప్రేమను కురిపించారు. షిర్డీ బాబా కాలంలో బ్రతికున్న వారి కుటుంబాల వారసులు సాయిబాబా మహిమల్ని కళ్ళకు గట్టినట్లు కనిపిస్తారు. అలానే నిన్నా మొన్నటివరకూ మనముందు సజీవమూర్తిగా, నడిచే దేవునిగా, విశ్వానికే వెలుగుగా నిలచిన సత్యసాయి సమాధి చెందగానే – ఆయన పుట్టపర్తిలో లేరు కదాయని మన దేశీయులు దర్శించడం తగ్గించారని ఓ భక్తుడు వాపోవడం విచిత్రంగా ఉంది. ప్రపంచంలో ఎన్నో వింతలూ, పవిత్ర క్షేత్రాలూ, సిద్ధులూ, అవధూతలుంటూ ఉన్నా ఏ దేశమూ దర్శించకుండానే, అందర్నీ, అన్ని దేశాలవారినీ దర్శింపచేసుకున్న అవతారమూర్తి భగవాన్ సత్యసాయి. చూడవచ్చే భక్తులను 'బంగారూ!' అంటూ వారి జీవితాల్ను సువర్ణమయం చేసారు.


ఘంటసాల వేంకటేశ్వరరావుగారు 'భగవద్గీత' శ్లోకాలను అర్థ తాత్పర్యంతో ఆలపించారంటే – అది సత్యసాయీ అనుగ్రహమే! ఆయన సత్యసాయి దర్శనం చేసుకుని – కొందరు పాడమన్నా గానం చేయలేదట. వారం రోజులు ఘంటసాల బాబా దర్శనం చేసుకుంటున్నారేగాని, బాబా వారితో మాట్లాడలేదు. ఘంటసాల ఎంతో బాధపడ్డారు. తనకిచ్చిన గదిలోనే ఎలాగైనా ఆశీస్సులందుకుని వెళ్లాలనుకున్నారు. తనకు వసతిగా యిచ్చిన గదిలో పడుకుని, స్వంత కవిత్వంతో **'నా సాయి నను చేర రాడోయీ'** అని ఎలుగెత్తి పాడగానే – సత్యసాయి తన మందిరాన్నుంచీ ఘంటసాలగారున్న గదికి వచ్చి, 'ఘంటసాల' వారి శరీరాన్ని స్పృశిస్తూ 'ఏం ఘంటసాలా బాగున్నావా, 'నీవు ఇప్పుడివాడవు కాదు, ఎనిమిది జన్మల నుంచీ నీవు నాతో ఉంటున్నావ్' అని గీతోపదేశంలో పార్థసారథి పార్థునితో అన్నట్లుగ, "ఎంత హాయిగా పాడావు–అని మందస్మిత వదనంతో – మరల ఒక పాట పాడు–అనగానే ఘంటసాల పరవశించి నాలుగు పాటలు పాడారు. అప్పుడు బాబా 'నేను విని ఆనందిస్తే సరిపోదు, బృందావనం వైటు ఫీల్డులో ఉన్న విద్యార్థులకు పాడి వినిపించు' అంటూ తన కారులో బాబా ఘంటసాలను కూర్చోబెట్టుకుని బృందావనం తీసుకునివెళ్లి, అసంఖ్యాకులైన విద్యార్థుల ముందు పాడింపచేసి ఆనందింపచేసారు, అనన్తరం ఘంటసాలను ఆశీర్వదిస్తూ, సత్కరించి పంపారు. అంతటి మహితాత్ముడైన ప్రేమమూర్తి సాయికి మరణం ఎక్కడిది? విదేశస్థులీ సత్యాన్ని గ్రహించారు. కాబట్టి అనుదినమూ వచ్చి బాబా సమాధి సందర్శిస్తున్నారు. మరికొన్నేళ్లలో పుట్టపర్తి మరో షిర్డీ అవుతుంది!●


SOUTHERN TRAVELS
happy holidaying...
**SOUTHERN TRAVELS PVT.LTD.**
(Recognised by Ministry of Tourism. Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.
Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax : 011-2875 7308, 4250 2090
e-mail : info@southerntravels.in
**Winners of National Award as "The Best Domestic Tour Operator" 2 Times in a row securing 1st Position in India from the Ministry of Tourisim, Govt. of India**
Book online through www.southerntravels.com
Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets
Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027
Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565
Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

**క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN**
**ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ**
HOTEL SOUTHERN
style. comfort. enjoy.
ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతితెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.
**Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport**

# పప్పిశెట్టి రాఘవయ్య చెట్టి చారిటీస్ వారి శతసంవత్సర ఉత్సవాలు!

## -పప్పు వేణుగోపాలరావు భాగవత సప్తాహపారాయణం!!-



పప్పిశెట్టి రాఘవయ్య శ్రేష్ఠి

వాసవీకన్యకానుగ్రహయే వైశ్యులను దాన ధర్మశీలురుగా తీర్చిదిద్దింది! ఆర్యవైశ్యులు లేనిచో ఆర్ష్య ధర్మం పూర్తిగా పోషణారహితమయ్యేది.

పప్పిచెట్టి రాఘవశ్రేష్టియనే వాసి గొన్న చెన్నయ్య వాసవైశ్యకుల వర్ధనుండు 1912 వసంవత్సరంలోనే తన సంపదలను ధార్మిక ధర్మకార్యాల నిమిత్తార్థమై యిచ్ఛాపూర్వకంగా యిచ్చేస్తూ పప్పిచెట్టి రాఘవయ్యచెట్టి చారిటీస్‌ను స్థాపించి,

శాశ్వత ధర్మ కీర్తిని పొందిన శత సంవత్సరాల సందర్భంగా, ఆ సంస్థ ట్రస్టీలు (విశ్వసింపదగినవారు) 'శతమానం భవతి' గా శతసంవత్సర (సెంటినరీ) సంప్రవర్ధిత భవనాన్ని నిర్మించడం, ఫిబ్రవరిలో 11 నుంచి 18 వరకూ విష్ణు సహస్ర నామ పారాయణంతో బాటు భాగవత శ్రవణ సప్తాహాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహింపచేయడం, చివరి రోజున 'రుక్మిణీ కల్యాణాన్ని' కన్నెలతో, దంపతులతో జరిపించడంతో కార్యక్రమం కల్యాణప్రదంగా జరిగింది.

వింటే భారతం వినాలి అన్నారు గానీ, అష్టాదశపురాణాలు వ్రాసి సంతృప్తి చెందకుండా, మహాభాగవతంను వ్రాసి, జీవితాన్ని సార్ధకం చేసుకున్నారు. వ్యాసులు మత్కృత పుణ్య విశేషమో ఏమో నన్నయ్య తిక్కన ఎర్రనాదులు ఆంధ్రీకరించకుండా ఉన్న భాగవతాన్ని సరళ శైలిలో, శ్రీరాముడే తన్ను ప్రేరేపించి వ్రాయించినట్టుగా రామనామాంకిత హృదయుడు 'బమ్మెర పోతనామాత్యుడు' శ్రీమదాంధ్ర భాగవతంగా రచించడం తెలుగువారు చేసుకున్న పుణ్యఫలం. మందారమకరంద మాధుర్యమైన పద్యములతో మంజుల తెలుగు భాషామతల్లి చిరకాలం వర్ధిలేట్లు, 'పోతన' కన్నా ఎవరు వ్రాయగలరనేట్టుగ–' పలికించెడెవాడు రామభద్రుండట నేపలికిన భవహరమగునట అంటూ తాను నిమిత్తమాత్రుడనని భక్తి ధోరణిలో వ్రాసిన 'శ్రీమదాంధ్ర భాగవతము'ను రచయిత సంస్కృంధ్రా భాషా విశారదచ సంగీత రసరాట్ నృత్యవిరాట్‌యైన **పప్పువేణు గోపాలరావుగారు** ఏడురోజుల పాటు శ్రవణ పేయంగా ఉపన్యసించడం, భక్తావేశపరులైన శ్రోతలను రసతన్మయుల్ని చేసింది.


**గోరంత భక్తి పొంగే వారింట కొండంత ఐశ్వర్యం పొంగుతుందంటారు ఆర్యులు! కో (మ)టి కోటి సుగుణాల వారాశియంటాను నేను, ఒకసారి అమెరికాలోని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభలో విశ్వవ్యాపారవేత్తగా, విశిష్ట గుణసంపన్నునిగా, అనతి కాలంలో విఖ్యాతి గొన్న జి.ఎం.ఆర్ గ్రంధి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ, కోమటి వద్ద కోడి గుడ్డంతయినా బంగారం ఉంటుందనే నానుడి ఉన్నట్టు చెప్పారు. అదేమోగాని, కోమటి లోగల కో(మ)టి సుగుణాలలో జనకోటి క్షేమాన్ని కోరే దర్శగుణ కోటి ఉన్నది. అందుకే పూర్వీకులు వారిని శ్రేష్టియని పిలిచేవారు. షావుకారు అనే యాజమానత్వ సింహాసన మును అధిష్టింప చేశారు. ఎవరు ఏ ధర్మం విడిచి పెట్టినను, వైశ్యులు వైష్ణవ ధర్మగుణాన్ని విడిచిపెట్టడం లేదు సరికదా కొనసాగిస్తూనే ఉన్నారు.**

**వైశ్యో దానస్యః- అని మనః స్ఫూర్తిగా అనడానికి- వారితో నాకు గల మహత్తరాను భూతులే తార్కాణం. ఎందరో చెన్న పట్నపు వైశ్య శిఖామణులు వందల ఏండ్ల క్రితం నుంచీ తమ సిరులను మూట గట్టుకుని విద్యా, వైద్య సాహిత్య, సాంస్కృతీ పోషణకు నిధులు సమర్పించి నిరతదాతలుగా నిలిచిపోయారు.**

శ్రీకృష్ణ భగవానుని నామ, యశో, రూప, లీలాదులను, భక్తుల పట్ల ఆ నల్లనయ్యకు గల అచంచల, అంకిత ప్రేమను దివ్యదీప్త వర్ణనలతో, దివ్యవాగ్ఝరితంగా ప్రవచించి, ఏడురోజులు శుకదేవుడు పరీక్షిత్తుకు వినిపించినట్లు వినిపించి వేణు గోపాలుడనిపించుకున్నారు.

హరిద్రాకుంకుమల 'గోపురం' హరికృష్ణ, వుమ్మిడి సుధాకర్‌దంపతులు, మడుపల్లి కిషోర్ గుప్త, హరిప్రసాద్, బదిరీ నారాయణ ప్రభృత నిర్వాహకులంతా కార్యక్రమం జయప్రదంగా జరిగేట్టు, భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఉండేట్టు, అంకిత భావంతో, దైవప్రేరణగా నిర్వహించడం ఎంతో ఆనందం కలుగజేసింది.


రుక్మిణమ్మకు కూర్చిన పున్నాగ మొగ్గలుగ, శివకామిని ముఖమండలంలో విరిసిన జాబిల్లిలా, వేణుగానలోలుని నెమలి పింఛములా, శ్రీచక్రతేజః రూపంగా, వ్యోమసీమలో నున్న మణిదీపంలా, గోలోక కృష్ణుని దివ్యదీప్యశోభాయమానంగా వేదిక, వేదికపై, అలిమేలు మంగను హృదిలో బంధించిన వేంకటేశ్వరుడు, భాగవతకథానాయక నాయకులైన రుక్మిణీ శ్రీకృష్ణ సహితమైన దివ్య చిత్రాలతో నంద(న) ధామంలా అలంకరించారు, దేవలోకంలోకి తీసుకువెళ్ళే దివ్యానుభవం, అనుభూతి కల్గించారు.



పప్పు వేణుగోపాలరావు ప్రవచనం నియమానుసారం, భక్తిశ్రద్ధలతో మహిళలు చేస్తున్న రుక్మిణీ కల్యాణం

శతవసంతాల సేవకు చిహ్నంగా హిందూ మిషన్ ఆసుపత్రిలో 100మంది వృద్ధులకు కాటరాక్టు శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు. త్యాగరాజనగర్‌లోని లోడ్డీఖాన్ వీధిలో పి.ఆర్.సి.సి. సెంటినరీ హాలు నిర్మించి, ప్రారంభించిన నాటినుంచీ ఏదో ఒక భక్తిరస కార్యక్రమం నెలనెలా వచ్చే నెలరాజు పూర్ణిమలా చేస్తూన్న ఈ వైశ్య ట్రస్టు సభ్యులను మనసారా అభినందిస్తున్నాం. ●

# సుహృదయులైన ఐ.ఏ.ఎస్. అధికారి ఎల్.వి. సుబ్రహ్మణ్యం
## - త్రికరణశుద్ధిగా శ్రీవారి సేవ చేసే అంకిత భక్తుడైన అధికారి! -



శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహం ఉంటేనేగానీ తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి పదవిలో నియమింపబడరు; నియమించడానికి శ్రీస్వామివారే అనుగ్రహించరు.

ఎన్.రమేష్‌కుమార్ ఐ.ఎ.ఎస్. నుంచీ ఐ.వై. ఎస్సార్ కృష్ణారావు వఱకూ గల అధికారులను నిశితంగా గమనించాను. స్వామివారి సేవల్లో వారు త్రికరణశుద్ధిగా విధులను నిర్వర్తించే కార్యనిర్వహణాధికారులుగా వచ్చారు. రమణా చారి బదిలీ అయి వెడ్తూన్నప్పుడు, ఐ.వై.ఎస్.ఆర్. కృష్ణారావు గారు బదిలీ మీద వెడ్తున్నప్పుడూ, ప్రభుత్వం మంచి అధికారులను బదిలీ చేస్తుందనే బాధపడ్డాను. కానీ ఎల్వీ. సుబ్రహ్మణ్యం కార్యనిర్వహణాధికారిగా వస్తున్నారంటే మంచి సమర్థుడైన వ్యక్తే వస్తున్నాడు. భగవద్భక్తీ, సౌజన్యత, చీమకైనా హాని చేయని సున్నిత హృదయమని, చిరుమందహాసమే సదా ఆయన మోమున కనిపిస్తుందనీ, తన్ను దర్శించవచ్చిన వారిపై చికాకుపడడం గానీ, సహనం కోల్పోయి మాట్లాడడంగానీ, చిన్నా మెత్తయిననూ అధికార అహం కనిపించదనీ, మాట్లాడడానికి కుతూహలం ఏర్పడుతుందనీ తిరుపతి వారే ఎందరో చెప్పగా సంతోషం కలిగింది. ఎప్పుడు చూద్దామాయనే ఉత్సుకత కూడా కలిగింది.

సత్యసాయిబాబావారు అస్వస్థగా ఉండి ప్రశాంత నిలయపు వాతావరణం అల్లకల్లోలమవుతుందేమోనని ప్రభుత్వం భావించి, ఆ దైవిక సంస్థ పాలనా విధానంలో పొరపొచ్చాలు తలెత్తరాదని, చక్కబరచాలనీ ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డి, అప్పుడు ఆర్థిక శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తూన్న ఎల్.వి. సుబ్రహ్మణ్యం సరియైన సమర్థుడని భావించి, పుట్టపర్తి పంపడం జరిగింది. ముఖ్యమంత్రి నమ్మకం ఉంచి పంపినందుకు శ్రీ ఎల్.వి. **(లవ్‌లీ)** సుబ్రహ్మణ్యం అక్కడి పనులను చక్కగా నిర్వర్తించి సమస్యలుత్పన్నంగాకుండా చేసి వచ్చారు. తిరుపతి పెద్దలైన నా మిత్రులు భీమాస్ రఘు, కంచి రఘురామ్ ప్రభృతులు చెప్పడం, దేవస్థానం ఉద్యోగస్థులు చెప్పడంతో ఆయన్ను చూచిరావాలనే కోరిక బలీయమైంది. ఇంతలోనే తిరుపతి పట్టణంలోని త్యాగరాజ సమితివారు త్యాగరాజ ఉత్సవాలకు నేను వెళ్ళడం, ముఖ్య అతిథిగా వచ్చిన ఎల్వీ సుబ్రహ్మణ్యంగారి ప్రక్కనే కూర్చుని సంభాషించడంతో నేను విన్నవన్నీ అక్షర సత్యములని నిర్ధారణ చేసుకున్నాను. ఆయన మృదుభాషి, మధుభాషి, మందహాసీ, కళాపిపాసి, సాహిత్యాభిలాషియనీ, విధులను తన పరిధుల్లో నిర్వహించగల దిట్టయని గ్రహించాను. అలాటి నిబ్బర, నిజాయితీ, అంకిత సేవా భావకుడే తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి కావాలి. లేనిచో ముఖ్యమంత్రి ప్రీసిడీయంకు సమానమైన దేవస్థానంలో దోషాలు ద్వేషాలకు దారులు తీయగలవు. ఒక ఉత్తమ సంస్కారియైన, సౌందర్యదరహాస విలసితుడైన సుబ్రహ్మణ్యం గారికి మా శుభాశీస్సులు. ●

# తిరుమలలోని దక్షిణ ఇండియా ఆర్య వైశ్యసత్రం 24వ వార్షిక వేడుకలు ఫిబ్రవరి 5,6న వైభవంగా జరిగాయ్

భక్త శిఖామణి బిరుదము అందుకున్నప్పట్నుంచీ, **ఆర్.ఆర్.నాథం** ఫౌండర్ చైర్మన్‌గా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో సత్రములు ఆర్యవైశ్యులందర్నీ కూడగట్టుకుని కట్టించడం, నిత్యాన్నదానములు జరిపించే కార్యక్రమాలెక్కువగా చేబట్టడం జరుగుతూన్నది. తొలుత తిరుమలలో నిర్మించిన దక్షిణ ఇండియా వాసవీ కన్యకాపరమేశ్వరీ గుబ్బా మునిరత్నం సత్రం తిరుమలలో నూరు గదులతో నిర్మింపబడిన తొలి సత్రం. బండరాళ్ళను పడగొట్టి, అక్కడ కళ్ళు చెదరే తాజ్‌మహల్ వంటి, సకల వసతులుగల సత్రమును నిర్మించి 23 సంవత్సరములయినది. 24వ సంవత్సర వార్షికోత్సవాన్ని, ఎప్పటివలెనే కల్యాణవైభోగంలా జరిపారు. పెద్ద కుమారుడు జీవన్‌కుమార్ మేనేజింగ్ ట్రస్టీ అయినప్పట్నుంచీ సత్రం శీతలీకరణ, ఆధునీకరణలను సంతరించుకున్నది. విద్యుత్‌లేమి కలుగకుండా జనరేటర్, సోలార్ విధానంతో వేడి నీరు, ప్రతీ గదిలోనే ఓ మినరల్ వాటర్ కేన్ సౌకర్యంతో, ఆధునికతకు తోడు ఆరోగ్య వాతావరణాన్ని కూరుస్తున్న తొలిసత్రమిదే.

ప్రారంభ తేదీని వార్షిక పుట్టినరోజుగా చేసుకుని గణపతి హోమం, సుదర్శన హోమంతో ప్రారంభించి ఫిబ్రవరి 6వ తేదీన పతాకావిష్కరణం, పూర్ణాహుతి, సత్యనారాయణ వ్రత కార్యక్రమం ఉపాహార పూర్ణాహారా విందులతో వచ్చిన అతిథులను సత్కరించే కార్యక్రమమును వైభవంగా జరిపిస్తున్నారు. తొంభైవ పడిలోకి వచ్చిన ఆర్.ఆర్.నాథంలో వృద్ధాప్యం చోటు చేసుకోలేదు. నడవలేడుగానీ, కార్యక్రమాల్ని నడిపించడంలో అతనికి దీటెవరూ రారు. దానికి తోడు పెద్దకుమారుడు జీవనకుమార్ తోడయ్యాడు. సి.హెచ్.రామమూర్తి, గొల్లపూడి మురళి వంటి ట్రస్టీల తోడ్పాటు, చక్రధారి కృష్ణభట్ అలుపెరుగని అహరహ సహకారంతో నాథం జరిపే ఉత్సవాలు కార్యక్రమాలు జగన్నాథుని రథ యాత్రలా సాగిపోతూన్నది. విజయకుమార్ వంటి ఉద్యోగస్థులు అంకితభావంతో పని చేస్తున్నారు. అశ్వనీకుమారు దెందువలనో ఈసారి కన్పించ లేదు.



ఈ 24వ సం॥ము వార్షికోత్సవానికి అంబికా కృష్ణ ప్రత్యేక అతిథి. చిరునవ్వులతో ఛమకీలతో సభను పులకింపచేశారు. నాథం 120 ఏండ్ల వరకూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూ ఆయన ఐశ్వర్యానికి తగ్గట్టు ఆయన వనరుల్నుంచీ కూడా ధానధర్మాలు చేయాలనీ అది మరుజన్మకు దానఫలం పుణ్యంగా పెట్టుబడియవుతుందని, ఆయనతో 45 సం॥ములకు పైగా స్నేహం ఉన్న చనువుతో సలహాయిస్తున్నాను. కృష్ణభట్ మంచితనం అందరికీ పంచే ఆరిందాగా కనిపిస్తున్నాడు తిరుమల వేంకటేశ్వరుడిచ్చిన సంపదను తిరిగి భగవద్భక్తుల సేవకే ముఖ్యత్వమిస్తున్నాడు. వీళ్ళిరువురూ నాకు సన్నిహితులు, నేను వీరికి శ్రేయోకాముణ్ణి. మరుజన్మలో కూడా తిరుమలలోనే వీరు సేవలందించే అదృష్టం శ్రీనివాసుడు వీళ్లకు కల్పించాలి.

**తిరుపతిలో శ్రీచక్ర హాస్పిటల్స్ వైద్యశాలను నెలకొల్పిన కృష్ణభట్ పేదసాదలకు కూడా వైద్యం అందేట్టు చేస్తారని నా విశ్వాసం.**



# భారతీయులు తరతరాల రాజధాని

*అన్ని రాష్ట్రాల సంస్కృతుల సమ్మేళనం ఈ నగరం- సంప్రదాయ-అధునికతల సమన్వయం...భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక... వేల ఏళ్ల చరిత్ర... లెక్కకు మించిన రాజవంశాలను స్వాగతించిన నగరం. ఒకరి విజయం... మరొకరి పరాజయం... అడుగడుగునా రక్తపాతం చిందించిన తీపి చేదు జ్ఞాపకాల సుమహారం... చారిత్రక కట్టడాల పురిటిగడ్డ. ఎర్రకోట జాతి గౌరవానికి, దర్పానికి దర్పణం ఢిల్లీ నగరం... సైనిక కవాతులు... త్రివర్ణ పతాకం రెపరెపలు... క్షిపణుల ప్రదర్శనలు, సాంస్కృతిక వారసత్వం- సాంకేతిక పురోగమనం... అన్నింటినీ మమేకం చేసుకున్న మహానగరం న్యూఢిల్లీగా పిలిచే మనదేశ రాజకానిని అధికారికంగా నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీగా వ్యవహరిస్తారు. మనదేశంలోని మెట్రోపాటిటన్ నగరాల్లో ఢిల్లీ పెద్దది. ఏడు పరస్పర భిన్నమైన సామ్రాజ్యాలను వేదిక, అరవై వేలకట్టడాల నిలయం. ఢిల్లీని మొదట కేంద్రపాలిత ప్రాంతంగా నిర్ధారించారు. 69వ రాజ్యాంగ సవరణ ద్వారా 1991లో రాష్ట్రం హోదా లభించింది.*

**ఇండియాకు రాజధాని ఢిల్లీ నా గుండెల్లో ప్రేమరాణి లిల్లీ - అన్నారు అభ్యుదయ కవి ఆరుద్ర!**

**నాన్నా! మేము ఢిల్లీ పోతాం, పిన్నికి మంచి చీరలు తెస్తామన్నారు బాలనాగమ్మ సోదరీమణులు!**

**ఢిల్లీ సుల్తానును పట్టుకుపోతాం అన్నాడు యుగంధర్ మంత్రి ప్రతాపరుద్రీయంలో!**

కరివెన బ్రాహ్మణులు ఢిల్లీ వీధుల్లో ఖురాను చదివి, పాదుషాను మెప్పించి కరివెన అగ్రహారానికి పన్ను మినహాయింపు తెచ్చుకున్నారు. ప్రతీ పుణ్యక్షేత్రములోనూ కరివెన బ్రాహ్మణ సత్రాలు నెలకొల్పి వైశ్యులకు దీటుగా షడ్రసోపేతమైన భోజనం పెడుతూ, పూటకూళ్ళ చరిత్రకు 'ఫుల్‌స్టాపు' పెట్టించేంతటి ఐశ్వర్యం సంపాదించారంటే ఢిల్లీ పాదుషా పరోక్ష ప్రేరణం ఉంది. జై బోలో ఢిల్లీ – తెలుగువారి గుండెల్లో ఢిల్లీ దాగి ఉన్నది. తెలుగు గుండెల్లో ఉన్న లిల్లీ!

ఢిల్లీ అన్ని రకాల ఆదాయవర్గాలకూ అనువైన నివాస ప్రాంతం. దేశంలో ఏ రాష్ట్రం నుంచి వచ్చిన వారైనా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవించవచ్చు. నగరపోలీసు వ్యవస్థ ప్రపంచంలోని అతి పెద్ద పోలీసు వ్యవస్థల్లో ఒకటి. శాంతి భద్రతల సమస్య ఉండదు. రైల్వే స్టేషన్, మార్కెట్‌ల వంటి జన సమూహం ఉండే ప్రాంతాల్లో నిఘా, తనిఖీ ఉంటుంది. ఇన్ని ఉన్నా అప్పుడప్పుడూ నేరాలు జరుగుతూనే ఉంటాయి. అవి ప్రధానంగా వార్తల్లోకి వస్తుండడంతో రాజధాని నగరంలో రక్షణ కరువన్న భావన కలుగుతుంటుంది. కానీ నిజానికి ఢిల్లీ క్షేమకరమైన నగరం.

## న్యూఢిల్లీ లోటస్ టెంపెల్...

పద్మాకారంలో ఉండే లోటస్ టెంపుల్ ప్రధాన ఆకర్షణ. లోటస్ టెంపుల్‌లో విగ్రహం ఉండదు. అన్నిమతాల వారు ఇక్కడ తమ ఇష్టదైవాన్ని స్మరించుకుంటూ ధ్యానం చేస్తారు.



లోటస్ టెంపుల్

## ఢిల్లీకి పేరుకు కారణం!

పర్షియా భాషలో దహ్లాజ్ అంటే ప్రవేశ ద్వారం అని అర్థం. అదే క్రమంగా ఢిల్లీగా వాడుకలోకి వచ్చి ఉండవచ్చని ఒక అభిప్రాయం. అలాగే 'రాజా ధిల్లు' అనే మౌర్యరాజు జ్ఞాపకార్థం క్రీ.పూ 50లో నగరాన్ని నిర్మించినట్టు, అదే ఢిల్లీగా వాడుకలోకి వచ్చిందని కొందరు అంటారు.

మున్సిపాలిటీ పరిధిలోని ప్రాంతాల్లో రోడ్ మెయింటెనెన్స్. వాటర్ సప్లయ్ వంటివి చాలా సిస్టమాటిక్‌గా ఉంటాయి. మెట్రో రైల్ వచ్చిన తర్వాత సామాన్యుల ప్రయాణం చాలా సౌకర్యంగా మారింది.

షాపింగ్‌కి సరోజినీ నగర్ మార్కెట్ (ఎస్ఎన్ మార్కెట్), కరోల్ బాగ్, సౌత్ ఎక్స్‌టెన్షన్, లజపతి నగర్, కరోల్‌బాగ్ ప్రధానమైన సెంటర్లు. ఇవీన్న దక్షిణ ఢిల్లీలోనే ఉన్నాయి. చాందినీ చౌక్‌లో పెళ్లి దుస్తులు, అలంకరణ సామాగ్రి దొరుకుతుంది. ఖాదర్ బజార్ హోల్‌సేల్ దుకాణాల్లో దేశం నలుమూలలా పండే దినుసులన్నీ దొరుకుతాయి. ఫర్నిచర్ దుకాణాలు జైల్ రోడ్‌లో ఉన్నాయి. (తరువాయి 21వ పేజీలో)

# డా॥ జయంతి శ్రీరామ్ గారి అస్తమయం!

ఉదయం ఉదయించిన సూర్యుడు సాయంత్రం అస్తమించక తప్పదు. ఆయుర్ప్రదాత, ఆరోగ్యప్రదాతయైన ఆ సూర్యనారాయణుడు జనుల ఆరోగ్యానికి నారాయణ స్వరూపులైన వైద్యులను పుట్టిస్తూంటాడు. 'వైద్యోనారాయణో హరిః' అన్నది అందువల్లనే! పరులు సౌభాగ్యం కోరే ప్రబుద్ధులైన ఆంధ్రులు కొందరు వైద్యులుగనూ, న్యాయకోవిదులుగనూ, మద్రాసు నగరంలో వాసం ఏర్పరచుకుని త్రికరణ శుద్ధితో సేవలు చేసారు.

అలాటి వారిలో శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మం నుంచీ వచ్చిన జయంతి శ్రీరామ్ గారు మద్రాసు వచ్చి ఎందరికో చికిత్సలు చేసి, ఆరోగ్యవంతుల్ని చేశారు. పుట్టిన ప్రదేశంలో ప్రాథమిక చదువులూనూ, పై చదువులకు రాజమహేంద్రవరం, వైద్యవిద్యకై విశాఖపట్టణం వెళ్ళి ఎమ్‌బిబిఎస్ చదివి, వైద్యునిగా మద్రాసును ఆవాసం చేసుకుని, చిరకాలం వైద్య సేవలందించిన ధన్యజీవి. పదవీ అనంతరం కూడా మద్రాసు కాన్సర్ ఆసుపత్రిలో ఓ దశాబ్దకాలం వైద్యసేవలందించి, హస్తవాసిగల వైద్యుడనే



పేరు పొందారు. అలాంటి చిత్త శుద్ధి గల వైద్యులను చిరకాల ముండేట్టు చేస్తాడా ఆదిత్యుడు. వీరెన్నో సత్కారములందు కున్నారు. పెరంబూర్‌లోని ఎస్.డి కళాపీఠం వీరిని సత్కరించింది. వీరి జ్యేష్ఠ కుమారుడు జయంతి సత్యనారాయణ కూడా హృద్రోగచికిత్సలో నిష్ణాతుడు. ఈయన్ను ఢిల్లీ తెలుగు అకాడమీ, మద్రాసులోని తెలుగు బ్రాహ్మణ మహాసభ, ఎస్.డి.రెడ్డి కళాపీఠం, ఎందరో మాన్యులు సత్కరించారు. జయంతి శ్రీరామ్ గారికుటుంబంలోని వారందరూ సహృదయశీలంగల డాక్టర్లే కావడం విశేషం. సుదీర్ఘకాలం సేవలు చేసి తొమ్మిది దశాబ్దముల కాలపుటంచులో 88వ సం॥ములో ఉన్న వీరికి కాలదేవత నూరేండ్ల కీర్తిని కీర్తింపచేసింది. 2012 సం॥ ఫిబ్రవరిలో సూర్యభగవానుడు తనతో కలుపుకుని అస్తగిరికి తీసుకుని పోవడం అస్మదాదులకు విచారం కల్గిస్తున్నప్పటికినీ, పూర్ణ జీవితమనుభవించిన వీరికి పుణ్యలోకప్రాప్తి కలగాలని ఆ పరమాత్ముని ప్రార్థిస్తున్నాం. ●

---

(20వ పేజీ తరువాయి)

## పర్యాటక ఆకర్షణలు...

కోటలు, స్మారక కట్టడాలు, మసీదులు, రాష్ట్రపతి భవన్, ఎర్రకోట, ఇండియాగేట్, రాజ్‌ఘాట్, శాంతి వన్, లక్ష్మీనారాయణ్ టెంపుల్, హుమయూన్ సమాధి, పురానాఖిలా, కుతుబ్‌మినార్, బహాయీ టెంపుల్ (లోటస్ టెంపుల్), జమామసీద్, దర్బార్ సైట్, జంతర్‌మంతర్, పార్లమెంట్ హౌస్, మ్యూజియంలు, పూలతోటలు, ఆర్ట్‌గ్యాలరీ ప్రధానమైనవి.

ఢిల్లీలో నివసించే వారికి అద్భుతమైన వరం రిపబ్లిక్ పేరేడ్‌ను చూడగలగడం. రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు రాజ్‌పథ్‌లో పేరెడ్ జరుగుతుంది. పేరెడ్‌కు పక్క లాన్స్‌లో కూర్చుండే అవకాశం ఉంటుంది. ముందుగా అనుమతి పొంది ఆ కార్యక్రమానికి హాజరుకావచ్చు. అన్ని రాష్ట్రాల శకటాలు, మిలటరీ, వాయు, నేవీ సేనలను, కొత్త క్షిపణులను స్వయంగా చూడవచ్చు. గ్రేడ్‌ల వారీగా సైన్యం కవాతు నిర్వహించడం, అశ్విక దళం కవాతు చేసేటప్పుడు మధ్యలో క్లీనింగ్ సిబ్బంది పరుగుపరుగున వచ్చి శుభ్రం చేయడం, మోటర్ బైక్ విన్యాసాలు, మూడురంగుల బెలూన్లను గాల్లో ఎగురవేయడం, ఏరోప్లేనులతో ట్రైకలర్ ఫ్లాగ్ విన్యాసాలను చూసే అవకాశం ఢిల్లీ వాసులకే ఎక్కువ. పెరేడ్ ముగిసిన తరువాత రాష్ట్రపతి కారులో వెళ్తూ అద్దాన్ని దించి కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చిన వారికి అభినందనం చేస్తారు. ఇది వాళ్లకు స్వీట్‌మెమరీ.

## గార్డెన్‌సిటీ...

ఢిల్లీ గార్డెన్‌ల నగరం. వాటిలో రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్‌లో బయట కనిపించని రకరకాల పూలను ఇక్కడ చూడవచ్చు. రోషనార గార్డెన్, లోఢి గార్డెన్ కూడా ముఖ్యమైనవే. సఫర్ట్‌జంగ్ టూంబ్ దగ్గర జనవరిలో రోజ్‌షో, ఫిబ్రవరిలో పురానా ఖిలాలో జరిగే ఢిల్లీ ఫ్లవర్ షో, దసరా సందర్భంగా పూల విక్రయదారుల పండుగ ప్రధానమైనవి. జన్‌పథ్‌లో రాజకీయ పార్టీల జాతీయ కార్యాలయాలు, అఫిషియల్ గన్‌మెన్‌తో ఎంపీల అధికారిక నివాసాలు, పార్లమెంట్ భవన్ వంటి ముఖ్యమైన నిర్మాణాలున్న హై సెక్యూరిటీ జోన్ ఢిల్లీ.

## ఢిల్లీ ఎప్పుడూ కేంద్రస్థానమే!

ఢిల్లీ నగరం వేలాది ఏళ్లుగా భారతదేశానికి రాజధాని. క్రీ.పూ ఆరవ శతాబ్దం నుంచి ఢిల్లీ జనావాసం. భారతదేశంలో ఎన్ని రాజవంశాలు మారినా పాలన కేంద్రం ఢిల్లీ, దాని పరిసరాలే! మహాభారత కాలంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థ నేటి ఢిల్లీయనే చరిత్రకారుల అధ్యయనం.

## ఆంధ్రాభవన్

మన ఆంధ్రా భవన్‌లాగ చాలా రాష్ట్రాలకు అధికారిక భవనాలు ఉన్నాయి. వీకెండ్‌లో వెళ్తే ఆయా రాష్ట్రాల ప్రముఖులు పది–పదిహేను మంది కనిపిస్తారు. తమ రాష్ట్రంలోనే ఉన్న భావన కలుగుతుంది. అన్ని రాష్ట్రాల పండుగలు, కల్చరల్ యాక్టివిటీలు, ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లు లోహి రోడ్‌లో జరుగుతుంటాయి.

మన వాళ్ళు ఢిల్లీ వాతావరణానికి అలవాటు పడడానికి కొంత సమయం పడుతుంది. వాతావరణానికి అనువుగా కొంత సమయం పడుతుంది. వాతావరణానికి అనువుగా జీవనశైలి మారాలి. శీతాకాలంలో ఇంట్లో కూడా స్వెటర్ మంకీ కాప్, సాక్స్ వేసుకోవాల్సిందే. ఈ కాలంలో అన్నం తినాలనిపించదు. రొట్టెలు తింటే దేహానికి తగిన వేడి అందుతుంది. ఇక్కడ అన్ని ప్రాంతాలవాళ్లు ఒకరితో ఒకరు స్నేహంగా మెలగుతారు. తమ సంప్రదాయాలను పాటిస్తూనే ఇతరుల సంప్రదాయాలను గౌరవిస్తారు. భిన్నత్వంలో ఏకత్వంలాగ అన్ని సంస్కృతులతో మమేకమైన మన రాజధాని ఢిల్లీలో నివసించడమెంతో సంతోషం.

–'సాక్షి'కి కృతజ్ఞతతో

*Compliments from*

**Sri Krishna Bhat**

**When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala**

**WOOD SIDE ANNEXE**

Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**

Ring Road, Tirumala. Ph : 517504

**HOTEL WOODSIDE**

E.Car Street, Tirupathi. Ph : 2284464

# ఆంగ్ల నవలను వ్రాసిన ఆంధ్ర సీమ కుర్రవాడు! ప్రచురించిన బ్రిటీష్ ప్రచురణ కర్త!!

గోదావరి జిల్లా నీరు త్రాగి అక్కడి పచ్చని పైరు పైటల పక్కుప గాలులు పీల్చినవాడు, అక్కడ పండిన ఆహారాన్ని భుజించిన ఆంధ్రుని ఘనత భూగోళమంతా వ్యాప్తి నొందుతుందనడానికి మరో నిదర్శనం ఈ విశ్వనాథ వెంకట్.

పేరులోని పేర్మి గూర్చే ఇద్దరు విశ్వాత్ముల నామధేయం ఇమిడి వున్నది. రాజరాజేంద్ర నరేంద్రుని పాలనాసీమగా, నన్నయ్య భట్టారకుడు నడయాడిన సాహితీ సీమ కదా! ఎందరెందరో కలాన్ని హలంగా పట్టి, సుమ కోమల, విమల సాహిత్యాన్ని పండించిన నేల. నన్నయ భట్టారకుణ్ణించి, చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు, కందుకూరి వీరేశలింగం పంతులు, భారత భాగవత, రామాయణ గ్రంథాలు ఒక్క చేత వ్రాసిన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి వరకూ కోటి మంది రచయితలు ఆ కోటిలింగాల సరసన పారే గోదావరి నీరును త్రాగినవారే!

తూర్పుగోదావరి జిల్లా గోకవరము వాస్తవ్యుడూ దాసరి రాధాకృష్ణ కుమారుడు విశ్వనాథ్ వెంకట్‌కు పదకొండవ వయసులోనే ఓ చక్కటి ఆలోచన కలిగింది. విదేశీ మాయాజాల పరిశోధన నవలలు ప్రపంచవ్యాప్తిని పొందుతున్నాయి. యువతనెంతగానో అలరిస్తున్నాయ్. లక్షలకొలదీ ప్రతులు అమ్ముడుపోవడమే కాకుండా, చలనచిత్రాలుగా కూడా వస్తున్నాయ్. ఈ మధ్య 'కాశీమజిలీ' కథల వలె, అనేక భాగాలుగా వెలువడి, ప్రపంచ దేశాల్లో చలనచిత్రాలుగ (అదీ ఎన్నో భాగాలుగా) తీయబడిన 'హారీ పోట్టర్' నవలే తాజా ఉదాహరణం. విఠలాచార్య చిత్రాల వంటి మాయాజాల నవలాగుచ్ఛం. పోనీ రచయిత్రి జె.కె.రౌలింగ్ సుప్రసిద్ధ రచయిత్రియా అంటే కానే కాదు. ఆ నవలను ఆంగ్లంలో వ్రాయడం లండన్ వారు ప్రచురించడమూ, అపార ప్రచారంతో ఆ నవల తాలూకు అన్ని భాగాల ప్రతులూ, వేడి వేడి పకోడీల్లా అమ్ముడుపోయాయ్. ఆ వేడి మూకుడులోని నవలల్ని అప్పటికప్పుడు చిత్రాలుగా నిర్మించి, ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసి కోటాను కోట్లు సంపాదించారు.

అలాటిది మన దేశంలో కాశీ యాత్ర నుంచీ కాశీ మజిలీల కథల వరకూ, జానపదాలను మెచ్చే చిత్రాలుగా తీసారు, విజయం సాధించారు. మనదేశంలో పురాణప్రదంగా, భక్తిపరంగా 'పేదరాశి పెద్దమ్మ' చెప్పిన సంస్కృతీ సువాసనల కథలున్నాయ్. మనమెందుకు ఆ ప్రయత్నం చేయకూడదూ అంటూ పదకొండేండ్ల కుర్రవాని మెదడులో తలపు మెదిలింది. ఆంగ్లంలోనే అయితేనే అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించవచ్చు. అయితే ఆ బిడ్డ తెలుగు మీడియంలోనే చదువుతున్నాడు. ఎలాగైనా ఇంగ్లీషులో వ్రాయాలి. రచనా వస్తువులో కూడా కొంత విభిన్నత కావాలి. ఎంతటి విశాల దృక్పథం?

ఈజిప్టులోని అద్భుత పిరమిడ్లు నిర్మాణాలు స్ఫురణకు వచ్చింది. ఆ పిరమిడ్ల ఆకారమే చిత్రంగా ఉంటుంది. తిరగేసినా బొంగరంలా ఉంటుంది. అవి కాస్మిక్ ఎనర్జీని ఆకర్షిస్తాయ్. నిజానికవి సమాధులు. అందు సమాధి చేయబడినవారు ఆత్మ శక్తీ రూపంలో తిన్నగా చేరుతారని కాప్‌స్టోనులు (రాతి తొడుగులు) పెట్టారు. విశ్వనాథ్ వెంకట్ ఆ విషయాన్ని ఓ ముఖ్యాంశంగా తీసుకుని, దానికి భారతీయతను జతపరుస్తూ వివేకదేవ్ అనే రాజును యోగియనే ప్రతినాయకుడు తప్పుదోవ పట్టించడం ప్రధాన కథాంశం.

ఆ పిరమిడ్లలోని కాస్మిక్ ఎనర్జీని విశ్వనాశనానికి వినియోగించాలనేది ఆ యోగి తలంపు. ఓ ఇద్దరు యువకులు యీ కుతంత్రాన్నీ, కుతంత్ర మూలకంగా సంభవించే విశ్వనాశనాన్ని విచ్ఛిన్నం చేయాలని వాళ్లు ప్రయత్నించడం వింత వింత సన్నివేశాలతో నవల సాగుతుంది.


అంతవరకూ బాగానే ఉన్నది. దాన్ని కాగితమ్మీద పెట్టడానికి అతడు చదువుతున్న ఇంగ్లీషు చాలదు. దానికితోడు అతడికి చిన్నప్పట్నుంచీ కంటి వ్యాధి ఉన్నది. 70 శాతం దృష్టిలోపం ఉంది. అదరలేదు, బెదరలేదు. నిరుత్సాహం అసలేపడలేదు. మన దేశ పౌరాణిక కథలను అంశారూపంగా కలుపుకుంటూ, తనకొచ్చిన ఇంగ్లీషులో దీర్ఘపు నోటు వ్రాసుకునేవాడు. ఆంగ్లపదాలు పట్టుబడడానికి ప్రతీ ఆంగ్ల పదమూ చదివేవాడు. చదివినది గుర్తుపెట్టుకునేవాడు. అటు తరువాత ఆంగ్ల నిఘంటువును దగ్గర పెట్టుకుని, దాని అర్థాన్నీ, వర్ణనాక్షరాల్ని సరిచూసుకునేవాడు. తరువాత వ్యాకరణ గ్రంథం తీసుకుని వాక్యనిర్మాణాన్ని సరిచూచుకునేవాడు.

ఈ విధంగా ఏడు సంవత్సరాలు అధికశ్రమ చేసాడు. కొలంబస్ అమెరికాను కనిపెట్టడానికి కూడా ఇంతటి శ్రమ పడి ఉండడు.

భాషకు పరిష్కారం దొరికింది. దృష్టి దోషానికి దిద్దుబాటు దొరికింది. చిత్తుగా రాసుకున్న నవల సుదీర్ఘంగా సాగింది. అయితే ఆ గజిబిజి దస్తూరీ ఎవరికి తెలుస్తుంది. తను వ్రాసిన దాన్ని 'కీబోర్డు' చూచుకుని టైపు చేసేవాడు. ఆ తెరపై పెద్ద అక్షరాలుగా మార్చుకుని చూసేవాడు. తండ్రి రాధాకృష్ణ, చెల్లెలు సాయిజ అతనికెంతో సహకరించేవారు.

సాఫ్ట్‌వేర్‌తోనే అక్షర దోషాలు, వ్యాకరణ దోషాలూ, వాక్యనిర్మాణం, కథా గమనాన్ని చూసుకుని సంతృప్తిపడుతూ నవలకు పూర్తి రూపాన్నిచ్చాడు. 'ఫారో

(తరువాయి 23వ పేజీలో)




**చిన్నప్పుడు శాస్త్రవేత్త కావాలనుకున్నాడు. దృష్టిలో వున్న దోషం కారణంగా ఇది సాధ్యం కాదన్నారు ఉపాధ్యాయులు. కావున మరో రకంగా తన విజ్ఞతను చాటుదామని రచనకుపక్రమించాడు. భాగ్యనగరంలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పరీక్షలు చేయిస్తే, ఫోటో ఫోబియో కంటి వ్యాధి చిన్నప్పుడే వచ్చింది. ఈ వ్యాధికి చికిత్స లేదు, మందుల్లేవు అన్నారు. అతడు దిగులు చెందలేదు. పిరికితనంతో సాధించేదీ లేదనుకున్నాడు. అయితే ఆసుపత్రి వైద్యులు అతని ధీరత్వాన్నీ, పట్టుదలనూ చూచి 'మ్యాజిక్' అనే సాఫ్ట్‌వేర్‌ను కంప్యూటర్‌లో లోడ్ చేసుకుని నవలా రచన కొనసాగించమన్నారు.**

**'గాలివాన' కథ వ్రాసి, ప్రపంచ కథల్లో ఉత్తమశ్రేణి రచనగా ఎన్నికయిన తరువాతనే పాలగుమ్మి పద్మరాజు పేరు పదుగురికీ తెలిసింది. ప్రసిద్ధ తెలుగు చిత్ర నిర్మాత దర్శకుడు బి.యన్.రెడ్డి 'బంగారు పాప'గా తెరకెక్కించిన తరువాతనే ఆయన వెండితెరపై రచయితగా రాణించారు. దాసరి విశ్వనాథ్ వెంకట్ కూడా తన నవల 'ఫారో అండ్ ద కింగ్' వెండితెర వెలుగులోకి రావాలనీ, అది ప్రపంచ దేశాలు కీర్తించే అవకాశం రావాలని అతడు బంగారుకలలు కంటున్నాడు. అతని కలలు నిజం కావాలనీ బ్రిటీష్ రచయిత్రి జె.కె.రౌలింగ్‌లా విశ్వవిఖ్యాతినొందాలని ఆశిద్దాం.**

## నీతి నిజాయితి నిరాడంబరతల నిలువెత్తు నాయకుడు
# పుచ్చలపల్లి సుందరయ్య!

**భా**రతజాతి నీతినిజాయితీలకు పుట్టినిల్లు. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి జీవమొసగి నడిపించిన అనిబిసెంట్, సోషలిస్టు పార్టీకి నీరుపోసి నారు వేసిన జయప్రకాష్‌నారాయణ, కమ్యూనిష్టు పార్టీ నేర్పాటుచేసి పటిష్టం చేసినవాడు, తెలుగువాడైన పుచ్చలపల్లి సుందరయ్య. సుందరయ్య నెహ్రూ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకుడు. ప్రధానమంత్రి హోదాకు సమమైనదే ప్రతిపక్ష నాయకుని హోదా. కానీ ఆయనెప్పుడూ ఢిల్లీలో పార్లమెంటుకు సైకిలు తొక్కుకునే వెళ్లేవాడు.



పుచ్చలపల్లి సుందరయ్య

ఒకసారి రష్యను పార్లమెంటు వర్గం వచ్చి నెహ్రూతో మీ ప్రతిపక్ష నాయకుణ్ణి చూస్తామని అడిగినప్పుడు, 'వేచి ఉండండి, ఆయన సరియైన సమయానికి ఒక్క నిముషం ఆలస్యంగాకుండా వస్తారన్నారు. అల్లంత దూరాన, పైకండువాతో సైకిలు త్రొక్కుకుంటూ వస్తున్న ప్రతిపక్ష నాయకుణ్ణి చూచి ఆ విదేశీ పార్లమెంటరీయన్లు విస్తుపోయారు.

సుందరయ్య పూర్తిపేరు పుచ్చలపల్లి సుందరయ్య రెడ్డి. వర్ణసూచిగా ఉన్న 'రెడ్డి' పదాన్ని తీసివేసి సుందరయ్యగానే పిలువబడ్డారు.

**అంతేగాక ఆయన భీష్ముడు!**

ప్రజాసేవకు అభ్యంతరమవుతుందనీ, పెళ్లాం అనేసరికి పిల్లలు కలుగుతారు. వారి బరువు బాధ్యతల్లో ప్రజాసేవకు పూర్తి సమయాన్ని కేటాయించలేమోనని ఆయన పెళ్లే చేసుకోని భీష్ముడు.

ఆయన ప్రారంభించిన కమ్యూనిష్టు పార్టీలో తొలుత కాంగ్రెసు, సోషలిష్టులే చేరారు. ఆయన భారత కమ్యూనిష్టు పార్టీని దక్షిణాపథం నుంచే ప్రారంభించారు. ఆయన నెల్లూరు జిల్లాకు చెందిన అలగానిపాడులో సదాచార రెడ్డి కుటుంబంలో జన్మించారు. మంచి వక్త, రచయిత. కమ్యూనిష్టు అయిననూ అధికార పార్టీ కాంగ్రెసు, సోషలిస్టు సభ్యుల అందరి అభిమానాన్నీ చూరగొన్న వ్యక్తి. ప్రత్యేకంగా ప్రధాని నెహ్రూ సుందరయ్య పట్ల ప్రత్యేక గౌరవం చూపేవారు.

వర్ణ వివక్షతను పాటించకుండా సుందరయ్య సహపంక్తి భోజనాలను చేసేవారు, ప్రోత్సహించేవారు. ప్రత్యేకంగా కార్మికులపై సుందరయ్య ప్రేమను చూపేవారు. అలాటి నీతీ, నిజాయితీ నిబద్ధత గల వ్యక్తి ఆ పార్టీ తరువాత తరాల్లో కనిపించలేదు. ఆనాడు అసంబద్ధంగా పార్లమెంటులో అల్లరి చేయడం, వాకౌట్లు చేయడం, స్పీకర్ పోడియం వద్దకు వెళ్లడం వంటి అవలక్షణాలు ఉండేవి కాదు. ప్రజా సమస్యలను ఘాటుగా విమర్శించి మాట్లాడేవారే తప్ప, పరుషములు మాట్లాడిన సందర్భములు లేవు.

నాకున్న జ్ఞాపకాన్ని బట్టి ఆనాటి స్పీకర్ నీతి, నిబద్ధతల్ని తు.చ. తప్పక పాటించే మాడభూషి అనంత శయనం అయ్యంగారు, ఆయనా తెలుగువాడే! తిరుపతి వాడు. శ్రోత్రియ బ్రాహ్మణుడైనప్పటికినీ హరిజనులను అక్కున చేర్చుకుని, వారికనేక ఉపాదులు కల్పించిన వ్యక్తి. పార్లమెంటులో అన్ని వర్గాల అభిమానాన్ని సంపాదించిన గాంధేయుడు.

ఇహ సుందరయ్య విషయానికి వస్తే, ఆయన కార్మిక ప్రియత్వమునకు, సుందరయ్య పుట్టినరోజే. కార్మిక దినోత్సవం కావడం యాధృచ్ఛికం.

విశాల ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి కారకులైన నలుగురు నాయకుల్లో సుందరయ్య ఒకరు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుందరయ్య వాడిన వస్తువులు, పుస్తకాలనూ భద్రపరిచారు. (సుందరయ్య వలెనే జిన్నూరులోని సుక్షత్రియుడైన ఉద్దరరాజురామరాజు తన పేరులోని 'రాజు'ని తీసి ఉద్దరాజురామంగా పిలబడ్డారు.) అది ఆనాటి నాయకుల సత్యసంధత. ●

---

(22వ పేజీ తరువాయి)

అండ్ ది కింగ్' అని నవలకు పేరు పెట్టాడు. ముఖపత్రం కూడా తనే వేసాడు. డిజిటల్‌లోనే కొన్ని శుద్ధప్రతులను తీసాడు.

ఇంటర్‌నెట్‌లో బ్రిటన్‌కు చెందిన సుప్రసిద్ధ పుస్తక ప్రచురణ సంస్థ అథర్ హౌస్‌ను గురించి తెలుసుకుని, దరఖాస్తు చేసాడు. ఆన్‌లైన్ ద్వారా శుద్ధప్రతిని పుస్తక సంస్థ నిపుణులచే చదివింపజేశాడు. వారందరూ నవల విశిష్టమైనదిగా గుర్తించి, 270 పేజీల్లో ఈ నవలను ఆకర్షణీయంగా ముద్రించారు. వెయ్యి రూపాయలుగా ప్రతి వెలను నిర్ధారించారు.


ఈ నవల బహుళ జనుల ప్రశంసలందినది. 'నెట్'ల వారందరూ ప్రశంసిస్తున్నారు. ఈ విజయ స్ఫూర్తితోనే మరో నవల 'ది విక్టోరియస్ మెన్' అనే ఆంగ్ల నవలకు రూపకల్పన చేస్తున్న విశ్వనాథ్ వెంకట్ వయస్సు 18 సంవత్సరాలే అంటే చాలా మందికి ఆశ్చర్యం కలుగవచ్చు.

ఇలాటి యువ రచయితా మేధావుల్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ నవలను కొనుగోలు చేసి అన్ని గ్రంథాలయములకు పంపాలి.

అతడు శ్రమపడకుండా విజయానికెదురు చూడడం లేదు. ఏడు సంవత్సరాల కఠోరదీక్ష, శ్రమ అతని నేపధ్యంలో ఉంది. ఇప్పుడు కూడా అతడూరికనే కూర్చుని ఉండలేదు. ప్రస్తుతం నూజివీడులో ట్రిపుల్ ఐ.టి. రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఈ రచన వ్యాసంగం కారణంగా రెండో సెమిస్టర్‌లో రెండు సబ్జెక్టులుండియున్నాయ్. ఇలాటి వారిని ప్రత్యేక దృష్టితో చూస్తూ, 10 మార్కులను కలుపుతారట గానీ వారు 4 మార్కులనే కలుపుతున్నట్టు తెలుస్తుంది. విశ్వనాథ్ వెంకట్ చదువుపట్ల గల శ్రద్ధాసక్తులు గ్రహించి, ప్రోత్సహిస్తే, బాగుంటుంది.

అనవసరం ధూర్త వ్యాసంగాలకెక్కువగా ప్రచారం యిచ్చే, బుల్లితెర వాళ్లూ, పెద్దపెద్ద దినపత్రికల వారు ఇలాటి విజ్ఞానవంతులకు బహుళ ప్రచారమొసగి ప్రోత్సహిస్తే, ఎంతో బాగుంటుంది. పెదదారులు పడుతున్న యువత కూడా విశ్వనాథ్ వెంకట్‌ను మార్గదర్శకంగా తీసుకోవాలి. గంటకో సమస్య, రోజుకో బంద్‌తో కాల హరణం, దేశ సంపదను ధ్వంసం చేయిస్తున్న నాయకులు కొంత బుర్రను దృష్టినీ ఇలాటి సాహితీపరులపై లగ్నం చేయాలి. తెలుగు జాతి ఖ్యాతి పరస్పర వైషమ్యాల పాలు చేయకుండా సాగరాలను దాటి విశాల విశ్వానికందేట్టు కృషి చేయాలి.

**వెంకట్ విశ్వనాథ్:** భవిష్యత్తు నీదేనయా! ప్రపంచ రచయితల్లో నీకో స్థానం ఉంటుంది. ●





# రామకృష్ణ మిషన్ బాయ్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక

రామకృష్ణా మిషన్ బాయ్స్ హైస్కూలు పూర్వ విద్యార్థుల కలయిక జనవరి 22వ తేదీ ఆదివారం నాడు స్కూలు ప్రార్థన మందిరంలో జరిగింది. ఈ కలయికలో ఇంతకు పూర్వం ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదువుకొన్న పూర్వ విద్యార్థులు దాదాపు 70 మంది సకుటుంబ సమేతముగా పాల్గొన్నారు. సుమారు 150 మందితో కూడిన ఈ కలయిక జయప్రదముగా ఆనందదాయకముగా జరిగింది.

కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమయింది. ప్రార్థనలో ఆలపించిన శ్లోకాలు అన్నీ రామకృష్ణ మిషన్ పాఠశాలలో నిత్యం విద్యార్థులు పాడే శ్లోకాలు అవటం విశేషం. ప్రార్థన అనంతరం పూర్వ విద్యార్థి కృష్ణప్రసాద్ (1975 ఎస్.ఎస్.ఎల్.సి) స్వాగత వచనాలు పలికారు. తదుపరి కార్యక్రమానికి హాజరయిన ముఖ్య అతిథి రామకృష్ణ మఠం స్వామిజీ పూజ్యశ్రీ యదునానంద, మాజీ ప్రధాన అధ్యాపకులు శ్రీ గోపాలాచారి గారు, మాజీ అధ్యాపకులు శ్రీయుతులు రాజమణిపిళ్ళె, సుబ్బరామయ్య, రాధాకృష్ణ, రామ్మూర్తి, మాజీ డ్రిల్ మాస్టర్ శ్రీ సత్యనారాయణ రాజు వేదికని అలంకరించగా, వారినందరినీ పూలమాలలతో పూర్వ విద్యార్థులు స్వాగతించారు. అటుపిమ్మట సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభమయింది. సాంస్కృతిక కార్యక్రమానికి పూర్వ విద్యార్థి డి.వి. రమణ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరూ పూర్వ విద్యార్థుల పిల్లలు అవటం ముఖ్య విశేషం. తొలుత కుమారి శిశికా నాట్యంతో ప్రేక్షకులని అలరించింది. కుమారి శివిక ప్రదర్శించిన హావ, భావ విన్యాసాలు నిష్ణాతులయిన నాట్య కళాకారులని తలపించాయి. కుమారి శివిక పూర్వ విద్యార్థి జి.వి. పాండురంగారావు తనయురాలు, కుమారి శివిక నాట్యాచార్యులు శ్రీ వెంపటి చినసత్యంగారి శిష్యురాలు అవటం ప్రత్యేకించి పేర్కొనదగ్గ విషయం. నాట్య కార్యక్రమం అనంతరం చిరంజీవి అజయ్ కర్ణాటక సంగీతాన్ని మాండొలిన్‌లో ఆలపించాడు. చిరంజీవి అజయ్ పూర్వ విద్యార్థి. ముక్కు సుబ్బారావు తనయుడు. చిరంజీవి అజయ్ మాండొలిన్ వాద్యం ప్రేక్షకులకి వీనులవిందు చేసింది. అనంతరం చిరంజీవి గోటేటి శ్రేయ భగవద్గీత శ్లోకపఠనం శ్రోతలని పులకింపచేసిన భక్తిపారవశ్యులని చేసింది. కుమారి శ్రేయ పూర్వ విద్యార్థి గోటేటి వేంకటేశ్వరావు పుత్రిక అవటం విశేషం. నాట్యము, సంగీతము, ఆధ్యాత్మికత మూడు కలబోసిన సాంస్కృతిక కార్యక్రమంగా బాగా రక్తి కట్టింది.

తదుపరి వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం జరిగింది. ఈ సత్కార కార్యక్రమానికి పిమ్మట జరిగిన గురువుల సన్మానానికి పూర్వ విద్యార్థి బి.ఎన్.వి. పార్థసారధి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ముందుగా సినీ జర్నలిజానికి, తెలుగు సాహిత్యానికి దాదాపు ఐదు శతాబ్దాలుగా ఎనలేని సేవ చేసి, ప్రస్తుతం ప్రముఖాంధ్ర పత్రిక ద్వారా దేశ విదేశాలలోని తెలుగువారిని పరిచయం చేస్తూ తెలుగు భాష కీర్తి ప్రతిష్ఠలను తన పత్రిక ద్వారా తెలియపరుస్తూన్న గోటేటి శ్రీ రామారావు గారికి సన్మానం జరిగింది. వీరి కుమారులు జి. వెంకటేశ్వరరావు రామకృష్ణా మిషన్ పూర్వ విద్యార్థి. అటుపిమ్మట – శంకరాభరణ రాగాన్ని సాగరసంగమంలో మధించి స్వాతిముత్యం వంటి ఆణిముత్యాలు నవరత్నాలుగా ఖండాంతర ఖ్యాతి గాంచిన తొమ్మిది చలన చిత్రాలను పూర్ణోదయా బ్యానర్ క్రింద నిర్మించిన తెలుగు చలనచిత్ర నిర్మాత శ్రీయుతులు ఏడిద నాగేశ్వరరావు గారికి సన్మానం జరిగింది. వీరి ముగ్గురు కుమారులు ఏడిద విశ్వమోహన్, ఏడిద శ్రీరామ్, ఏడిద రాజాలు రామకృష్ణా మిషన్ పూర్వ విద్యార్థులు.

తదనంతనం శ్రీయుతులు బాలసౌరి రెడ్డి గారికి సన్మానం జరిగింది. వీరు హిందీ భాషా కోవిదులు. హిందీలో అనేక రచనలు వీరి కలంనుండి వెలుడ్డాయి. వీరి తనయుడు వెంకట్రామరెడ్డి పూర్వ విద్యార్థి అవటం విశేషం. సన్మాన గ్రహీతలు శ్రీయుతులు గోటేటి శ్రీరామారావు గారు, ఏడిద నాగేశ్వరరావు గారు, బాలసౌరిరెడ్డి గారు మాట్లాడుతూ మద్రాసు నగర ప్రశస్తిని కొనియాడుతూ అలనాడు మద్రాసు పట్టణం తెలుగు సాహిత్యానికి, సంస్కృతికి, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు రాజధానిగా పొందిన ప్రాచుర్యాన్ని గుర్తుచేసారు. అదేవిధంగా అప్పట్లో తెలుగువారి పిల్లలకు రామకృష్ణా మిషన్ బాలకోన్నత పాఠశాల ఏవిధంగా విద్యాబుద్ధులు నేర్పిందో, తల్లిదండ్రులుగా తమ పిల్లలు రామకృష్ణా మిషన్‌లో చదువుకున్నప్పుడు తాము ఎంత గర్వించేవారమో, గత స్మృతులని నెమరు వేసుకున్నారు. 1932లో ప్రారంభించిన తెలుగు మీడియం తరగతుల్ని కొన్ని కారణాల వల్ల తీసివేయటం బాధాకరమనీ,





# స్వామి వివేకానందుని పలుకులను ఆచరణలో పెట్టగల యువతర సమర్ధత సమావేశం పొడుగునా ద్యోతకమైంది.

మళ్ళీ తెలుగు మీడియం తరగతుల్ని లేదా కనీసం తెలుగు సబ్జెక్ట్‌ని ప్రవేశపెట్టాలని ఈ పెద్దలు వేదికని అలంకరించిన స్వామిజీని అభ్యర్థించారు.

అటుపిమ్మట పూర్వ విద్యార్థులు వారి సతీ సమేతంగా ఉపాధ్యాయులకు వారి శ్రీమతులకు సన్మానం చేశారు. ఉపా ధ్యాయులు స్పందిస్తూ దాదాపు మూడు దశాబ్దాలు దాటినా, పూర్వ విద్యార్థులు తమకు ఈవిధంగా ఘనసన్మానం చేయటం తమకెంతో ఆనందాన్ని కలిగించిందని చెబుతూ, 'పూర్వ' విద్యార్థులు వారి కుటుంబం కలకాలం ఆయురారోగ్యాలతో తులతూగుతూ నిత్యం సంతోషంగా వుండాలని మనసారా దీవించారు. అటుపిమ్మట కార్య క్రమానికి హాజరయిన పూర్వ విద్యార్థుల తల్లి దండ్రులు అందరిని ఉచితరీతిని సన్మానించారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సతీమణిలు ప్రసంగించారు. పూర్వ విద్యార్థి ఉదయభాస్కర్ సతీమణి మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని ఈనాటి చాలా పాఠశాలలో అది కొరవడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దలపట్ల గౌరవం, వినయం, విధేయతతో కూడిన ప్రవర్తన పిల్లలకు పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన వల్లనే అబ్బుతుందని పూర్వ విద్యార్థి సి.సుబ్రహ్మణ్యం అర్ధాంగి శ్రీమతి అభిప్రాయ పడ్డారు. పూర్వ విద్యార్థి దామోదర్ శ్రీమతి మాట్లాడుతూ ఈవిధంగా పూర్వవిద్యార్థులు కుటుంబ సమేతంగా కార్యక్రమం జరుపుకోవటం ఆనందాయకమన్నారు. ఆనందం, సంతోషంతో పాటు బాధలని, కష్టాలని కూడా అందరూ కలిపి పంచుకోవాలని, అంతా ఒక పెద్ద కుటుంబంగా మసలుకోవాలని ఆమె తమ ఆకాంక్షని వెల్లడించారు.

అనంతరం పూర్వ విద్యార్థుల ప్రసంగం జరిగింది. **హైందవ సంప్రదాయం మతం కాదు సనాతన ధర్మం. అది నిరంతర గంగా ప్రవాహం. హిమవత్పర్వతాలలో ఉత్పన్నమైన గంగ భారత మాతని స్పృశించి దేశాన్ని సుభిక్షం చేసి సాగరంలో కలిసి మరల మేఘంగా మారి, మళ్ళీ హిమవత్పర్వతాలని తాకి గంగగా ప్రవహిస్తుంది. అదేవిధంగా మమతలు, నైతిక విలువలు, సంస్కృతీ మన దేశ సంప్రదాయంలో ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా వ్యాపిస్తాయి. ఈ వ్యవస్థలో తాతయ్యలు, తండ్రులు వారసత్వంగా ప్రవహించే సంపదకి వారధులు, అమ్మమ్మలు, నాన్నమ్మలు, తల్లులు, మాష్టారులు ఆ వారధికి పునాదులు. ఈ వారసత్వ సంపదని తమకు అందిచ్చిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞత తెలుపుతూ సన్మానించటం తమకు కలిగిన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పూర్వ విద్యార్థులు జి. వెంకటేశ్వరరావు, జి. రాజగోపాల్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా, జీవితంలో అన్నివిధాల రాణించటానికి కావలసిన అంశాలను తాము స్కూల్‌లో నేర్చుకున్నామని, ఈ ఇద్దరు పూర్వ విద్యార్థులు అన్నారు** స్వామిజీ ప్రసంగిస్తూ పూర్వ విద్యార్థులు ఈవిధంగా ఉపాధ్యాయులకు సన్మానం చేయటం తమకెంతో ఆనందాన్ని కలుగ చేసిందన్నారు. అందరూ సంఘసేవ, ఆధ్యాత్మిత చింతనని అలవరచుకోవాలని, ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతని ప్రసాదిస్తుందని, మనిషికి ఆరోగ్యాన్ని ఇస్తుందని ఉద్బోధించారు. తెలుగు మీడియం తరగతుల్ని పునఃప్రారంభించాలన్న అభ్యర్థనకు స్వామిజీ సానుకూలంగా స్పందిస్తూ, ఈ అభ్యర్థనని తమ ఉన్నత అధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చారు. అటుపిమ్మట 1976 సంవత్సరంలో స్కూలులో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణుడయిన పూర్వ విద్యార్థి శ్రావణ్‌కుమార్, కార్యక్రమం రథసారథులు పూర్వ విద్యారులు దామోదర్, సురేంద్రకుమార్‌లు ప్రసంగిస్తూ, తమ బాల్య స్మృతులని నెమరు వేసుకున్నారు. దామోదర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

అనంతరం కార్యక్రమానికి హాజరయిన వారందరికి విందు భోజనం కనులవిందుగా జరిగింది. విందు భోజనంలో వంటకాలన్నీ మద్రాసులో స్థిరపడిన కొందరు పూర్వ విద్యార్థులు వారి సతీమణిలు ఇంటిలోనే వండి తీసుకొని వచ్చి స్వయంగా అందరికీ వడ్డించారు. పూర్వ విద్యార్థులు రెండు జట్లుగా 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ ఆడారు. సాయంత్రం 6 గంటలకి టి.నగర్, ఆంధ్రా క్లబ్‌లో మరల పూర్వ విద్యార్థుల సమావేశమై, చిన్ననాటి కబుర్లు, చతుర సంభాషణ, ఛలోక్తులు, పాటలు, నృత్యాలతో, వినోద కార్యక్రమం అనంతరం విందు భోజనంతో ఆనంద డోలికలతో వీడ్కోలు పలుకులు పలికారు. ●


















# గణేష్ అందరి 'స్త్రీ'ల్లోనూ అమ్మను చూడడంతో బ్రహ్మచారిగా ఉండిపోయారు!

## రామకృష్ణ పరమహంస అందరి స్త్రీలలోనూ 'అమ్మ'నే చూసారు!






స్త్రీని విలాస వస్తువుగా చూడని దేశమేదైనా ఉందంటే భారతదేశమే! 'స్త్రీ'ని శక్తిస్వరూపిణిగా, మాతృమూర్తిగా ఉన్నతస్థానం కల్పించినది భారతదేశమనేది నిర్వివాదాంశం.

భారతదేశం గర్వించదగ్గ మహనీయుల్లో రామకృష్ణ పరమహంస ప్రథములు. ఆయన ఉపన్యసించకుండా, గ్రంథ రచనలు చేయకుండా మనుష్యుల్ని తత్వవేత్తలుగా మార్చారు. వేదం, ఉపనిషత్తులూ, అష్టాదశ పురాణాల సారాన్ని చిన్న చిన్న కథలుగా చెప్పేవారు. వివాహం చేసుకున్నప్పటికినీ ఆయన బ్రహ్మచారిగానే జీవితం కొనసాగించారు. భార్యయైన శారదాదేవిలో ఆయన శారదాంబను చూసారు. మాతృస్థానం యిచ్చి పూజించారు. దేవునిపై విశ్వాసం లేని నరేంద్రుణ్ణి వివేకానందునిగా మార్చి, విశ్వానికి హిందూ మత ప్రాశస్త్యాన్ని ఎరిగింపచేసారు. చేతుల్లో చిల్లిగవ్వ లేకుండా అమెరికాకు అతి నిరాడంబరంగా వెళ్లి, విశ్వమత సభల్లో హైందవ ధర్మమంటే విశ్వకుటుంబం, వసుదైక కుటుంబమని తెలియచేసిన తొలి సాధువరేణ్యుడాయనే.

రామకృష్ణ పరమహంస ప్రభావంతో ఎంతో ఎత్తుకు ఎదిగిన వివేకానందుడు రామకృష్ణ మిషన్ స్థాపించి, ఆయన బోధనలే గాకుండా, పీడిత సమాజం యొక్క బాగోగులు చూస్తూ, సమాజ సేవా కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టిన, సాధువరేణ్యుడు వివేకానందులు వారయితే, చిన్న చిన్న కథలతో తను దర్శించినవారిని ప్రభావితం చేసినది రామకృష్ణ పరమహంస.

అన్యమతాలను ద్వేషించినంతమాత్రాన స్వమతంలోనిమహత్యాన్ని పెంచుకోలేం! కానీ మన మతంలోని ధర్మాలనూ, సాంప్రదాయాలనూ సూక్ష్మంగా చెప్పిన కాళికా వరప్రసాది రామకృష్ణ పరమహంస. పరమహంసయనే పేరు వారికే చెందుతుందనీ ఈ చిట్టి కథ చెబుతుంది: జగన్మాత పార్వతీ తనయుడైన వినాయకుడు! ఒకసారి తన గోళ్ళతో పిల్లిబుగ్గలను గీరాడు. గీరిన విషయం అప్పుడే మరిచాడు. తరువాత తల్లి దగ్గరకు వెళ్లాడు. ఆమె బుగ్గలపై రక్తపు గీరలుండడం చూచి విస్తుపోయాడు. 'ఏఁవిటమ్మా ఈ గీతలు – నిన్నెవరు రక్కారు' అని అడిగాడు. నన్నెవరు గీరగలుగుతారు. నీవేరా, నీ గోళ్ళతో నన్ను గీరావు – అంది తల్లి. అమ్మా! నేను నీ దగ్గరకు రానేలేదు. అలాంటప్పుడు నిన్నెలా గీరగలుగుతాను – అంటూ ప్రశించాడు వినాయకుడు. ప్రశ్నించి అమాయకంగా ముఖం పెట్టాడు. వినాయకా – నీవు పిల్లి బుగ్గలను గీరలేదా? అని ప్రశ్నించింది తల్లి. అవును పిల్లి బుగ్గలను రక్కితే నీ బుగ్గలెందుకు రక్తపు జీరలయ్యాయి అంటూ తిరుగు ప్రశ్న వేశాడు గణనాథుడు. గణనాథా! ఈ విశ్వమంతా నా శరీరమే వ్యాప్తినొందిఉన్నదని నీవెరుగవా? జీవరాశిలో ఏ ప్రాణిని నొప్పించినా అది నాకే నొప్పించినట్లవుతుంది కదా! జీవరాశిలన్నిటిలోనూ జీవశక్తినై నేనున్నాను. ప్రకృతి మాతగా, గోమాతగా, నదీమాతగా, భూమాతగా, తులసీమాతగా దేశమాతగా ప్రతీ స్త్రీలోని మాతృశక్తిగా ఉంటున్నాను. ప్రపంచ శక్తులుగా మాతాపితరులే ఉన్నారని గ్రహించి ముమ్మారు మాతాపితరులను భక్తితో ప్రదక్షిణం చేసినవాడవుగా ఈ మాత్రం గ్రహించలేకపోయావా నాయనా! జగన్మాత అనేసరికి గణేశుని దృష్టిలో ప్రతి స్త్రీ తల్లిగానే కనిపించింది. స్త్రీకి మాతృస్థానం యివ్వడంతో అతడు పెళ్లినే చేసుకోలేదు. జీవితాంతమూ గణేశుడు బ్రహ్మచారిగానే ఉండిపోయాడు అన్నారు రామకృష్ణ పరమహంస. ●

# బాల్యానికీ భద్రత లేదు, వృద్ధాప్యానికీ భద్రత లేదు!



భారత భాగ్యవిధాతా! తలచుకుంటే గుండెలు బీటలు వారుతుందయ్యా! పొత్తిళ్ళలోని పసిడికొమ్మకూ భద్రత లేదు, వయసుడిగిన వృద్ధులకూ భద్రత లేదు, మనిషి ఆయుఃప్రమాణం పెరిగిందంటున్నారు.

**ఎనభైలు, తొంభైల వరకూ**
**ఎందుకు బ్రతకాలి? ఏం**
**అరవైతో సరిపెట్టుకోలేవా?**
**అది పెద్దలు చెప్పిన షష్టిపూర్తి**
**దానితో జీవిత స్ఫూర్తిని చెందు!**
**అంతవరకూ నీకు తండ్రి వుంటే**
**అదృష్టవంతుడవు! ఉండదుగా!**

వృద్ధాప్యమనుది ఒక ఆకు రాలు కాలం. మహావృక్షంలా ఎదిగావు. ఆకులన్నీ పండురంగు వచ్చాయి. అవి పండుటాకులానూ రాలవచ్చు; ఎండుటాకులగానూ రాలవచ్చు. రానున్న రోజులన్నీ క్రూరంగా ఉంటాయ్, భారం పెంచుతాయ్. నిర్లిప్తంగా, నిస్సారంగా, నిర్దయ, నిస్సాకారంగా, మసకబారుతున్న ప్రేమల వలయంలో, సాలెపురుగుగూడు మధ్య శిశిరగీతం పాడకు. బాంధవ్యాలూ, పేగు బంధాలూ ధూళిలోని పాదముద్రలే!

బిడ్డలచేత వెలివేయబడిన తల్లీ, బలి కాబడిన తల్లీ! బ్రతికుండగానే తండ్రిన స్మశానంలో విడిచిన కొడుకూ! ఇవి కథలు కావు, పత్రికల్లో ఫోటోలతో వస్తూన్న వాస్తవాల వ్రాతలు. ఆలోచన తట్టని సంతానానికి ఆలోచన యిస్తున్న మీడియా. వేళ్ళునని వృక్షం ఉంటుందా, తండ్రీ తల్లీ లేకుంటే నీవెలా వచ్చావ్? కించెత్తు ప్రేమ, కించిత్ అభిమానం, కించిత్తు గౌరవం యివ్వమనీ, పడమటి దిశకు మళ్లిన భానుడెంతో కాలం నిలవడనీ చెప్పే బోధకుడూ, చోదకుడూ లేని భారతమిది భారత భాగ్యవిధాతా.

సృష్టికి ప్రతిసృష్టి చేసిన విశ్వామిత్రుడు పుట్టిన ఈ దేశంలో సృష్టి కాధారభూతమైన ఆడ శిశువులను చంపేస్తున్నారని ఎరుగవా? ప్రపంచీకరణ అప్రాచ్య సాహిత్యం ఈ దేశాన్ని మోసగిస్తుందని గ్రహించవయ్యా! ●